నేటి ఫోకస్ న్యూస్
అను నిత్యం...ప్రజా పక్షం...
తెలుగు డిజిటల్ దినపత్రిక
తెలంగాణ జిల్లాలు
ఆదివారం 15, ఫిబ్రవరి 2026
పేజీలు:4



# చైర్మన్ పీఠంపై ముగ్గురి మధ్య సయోధ్య కుదిరేనా?

• అగ్ని పరీక్ష ఎదుర్కొంటున్న ఎమ్మెల్యే మేఘారెడ్డి

వనపర్తి ప్రతినిధి, (నేటి ఫోకస్‌న్యూస్/జి.శ్రీనివాస యాదవ్ జగత్‌పల్లి)-ఫిబ్రవరి 14:

**వనపర్తి మునిసిపల్ పీఠంపై ఉత్కంఠ** రేగుతోంది. చైర్మన్ పీఠంపై జనరల్ మహిళకు రిజర్వ్ కావడంతో ఈ స్థానం ఎవరికి దక్కుతుందనే ఉత్కంఠ క్షణక్షణం వనపర్తిలో కాక రేపుతోంది. వనపర్తి నియోజక వర్గానికి గుండెకాయ లాంటి మునిసిపల్ పీఠంపై అంతటి ప్రాధాన్యత ఉండటంతో ఆశావహులు గంపెడు ఆశలు పెట్టుకున్నారు. ఎమ్మెల్యే మెగా రెడ్డి విజయం సాధించినప్పటి నుంచి చైర్మన్ అభ్యర్థిగా చీర్ల చందర్, మార్కెట్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్ పేర్లు ప్రచారంలోకి వచ్చాయి. కాలక్రమేణ రాజకీయ సమీకరణలు మారుతుండడంతో అనూహ్యంగా కాంగ్రెస్ పార్టీకి చెందిన వ్యాపారవేత్త మిగతా 2లో..





# అంతుచిక్కని కల్వకుర్తి రాజకీయం

## జనరల్ స్థానంలో బీసీకి అవకాశంపై చర్చ

### ఎమ్మెల్యే పట్టుదలతో బీసీకే అవకాశం దక్కే ఛాన్సుందా..?

కల్వకుర్తి, (నేటి ఫోకస్‌న్యూస్)-ఫిబ్రవరి 14:

**ఈనెల 16వ తేదీన మున్సిపాలిటీ చైర్మన్,** వైస్ చైర్మన్‌ల ఎంపిక నేపథ్యంలో కల్వకుర్తి మున్సిపాలిటీ పరిధిలో 22 వార్డులు ఉండగా 13 వార్డులు కాంగ్రెస్, ఐదు వార్డులు బిజెపి, మూడు వార్డులు టిఆర్ఎస్, ఒక్క వార్డు స్వతంత్ర అభ్యర్థి విజయ సాధించగా చైర్మన్ కావడానికి కాంగ్రెస్ పార్టీకి అవకాశం ఉన్న కల్వకుర్తి మున్సిపాలిటీ చైర్మన్ జనరల్ మహిళా కావడంతో జనరల్ స్థానంలో బీసీకి అవకాశం కల్పించడంపై ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి గట్టి పట్టుదలతో ఉన్న జనరల్ స్థానాలలో గెలిచిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు జనరల్ స్థానాన్ని బీసీకి కేటాయించడం ఎందుకు జనరల్ మహిళలు అధిక స్థానాలలో విజయం సాధించడం జరిగింది వారికి అవకాశం కల్పించాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులపై మిగతా 2లో..

# రంగారెడ్డి తండాలో తాగునీటి కష్టాలు




• మిషన్ భగీరథ అధికారులు ఉన్నట్టా లేనట్టా?
• మిషన్ భగీరథ నీరు అందక అవస్థలు పడుతున్న గిరిజనులు
• పట్టించుకోని అధికారులు, ప్రజాప్రతినిధులు

పూర్తి వివరాలు 2వ పేజీలో..





## చైర్మన్ పీఠంపై ముగ్గురి నాయకుల మధ్య

# సయోధ్య కుదిరేనా?

(మొదటి పేజీ తరువాయి)




ఎస్ ఎల్ ఎన్ రమేష్ పేరు కాంగ్రెస్ వర్గాల నుంచి విస్తృతంగా ప్రచారంలోకి వచ్చింది. చైర్మన్ స్థానం జనరల్ అయితే ఎస్ఎల్ఎన్ రమేష్ బరిలో నిలబడే యోచనలో ఉండగా జనరల్ మహిళకు రిజర్వు కావడంతో ఆయన పునరా ఆలోచనలో పడ్డారు. దీంతో కాంగ్రెస్కు చెందిన పలువురు కీలక నాయకులు ఎస్ఎల్ఎన్ రమేష్ సతీమణి మాధవిని బరిలో నిలబెట్టాలని తీవ్ర స్థాయిలో ఒత్తిడి తేవడంతో మాధవి పేరు చైర్మన్ అభ్యర్థిగా అనధికారికంగా విస్తృతంగా ప్రచారం జరగడంతో పాటుగా పలువురు ఆ పార్టీకి చెందిన నాయకులు సైతం ఇదే విషయాన్ని ధ్రువీకరిస్తూ వచ్చారు. మున్సిపల్ ఎన్నికల్లో ఒకటి రెండు ఘటనలు మినహా ముగ్గురు నాయకుల మధ్య ఏకాభిప్రాయంతోని బి ఫామ్ లు అందజేయడంతో స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ ఘన విజయం సాధించింది. పార్టీ అభ్యర్థులకు బి ఫామ్ ఇవ్వకముందు రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు చిన్నారెడ్డి, ఎమ్మెల్యే మేఘారెడ్డి, డిసిసి అధ్యక్షులు శివసేన రెడ్డి లు ఏకతాటి పైకి వచ్చి అభ్యర్థులను సమన్వయ పరుస్తారా లేదా అని అందరిలో ఆసక్తి రేపుతున్న తరుణంలోనే ముగ్గురు నాయకులు పార్టీ ప్రతిష్ఠతే లక్ష్యంగా ఏకతాటిపైకి వచ్చి సమర్థులకు టికెట్ల కేటాయింపు విషయంలో ఒకే సరళిని అవలంబించడంతో కాంగ్రెస్ విజయదుందుభి మోగించింది. మరో 24 గంటల్లో మునిసిపల్ చైర్మన్ గా ఎన్నికయ్యే అభ్యర్థిత్వంపై ముగ్గురు నాయకుల మధ్య సమన్వయం కుదురుతుందా లేదా అనే ప్రశ్న మునిసిపల్ రాజకీయాల్లో చర్చకు దారితీస్తోంది. ఎస్ ఎల్ ఎన్ మాధవి రమేష్, చీర్ల రజిని చందర్, ధనలక్ష్మి, బి. రమాదేవి కృష్ణ, చైర్మన్ పీఠం తమకంటే తమకే కేటాయించాలని కోరుతుండడంతో ముగ్గురు నాయకులు సమన్వయంతో ఎవరికి కట్టబెడతారనే చర్చ ఊపందుకుంది. ఎమ్మెల్యే మెగా రెడ్డి ఎస్ఎల్ఎన్ మాధవి రమేష్, చీర్ల రజిని చందర్ ఇద్దరు కావాల్సిన వ్యక్తులు కావడంతో ఆయన ఇద్దరిలో ఎక్కువగా ఎవరి వైపు ముగ్గు చూపుతారనేది ఎవరికి వారే లెక్కలేసుకుంటున్నగా డిసిసి అధ్యక్షులు శివసేనారెడ్డి, ప్రణాళికా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు చిన్నారెడ్డి కాంగ్రెస్ సీనియర్ నాయకురాలు ధనలక్ష్మి వైపు మొగ్గు చూపే అవకాశాలు ఉన్నాయని ప్రచారం జరుగుతుండడంతో ఈ నేపథ్యంలో అత్యధిక కౌన్సిలర్లు ఎమ్మెల్యే మేఘారెడ్డి నిర్ణయానికి కట్టుబడి ఉండడంతో ఎమ్మెల్యే నిర్ణయమే కీలకంగా మారే అవకాశం ఉంది. చైర్మన్ అభ్యర్థిని సమన్వయంతో ఖరారు చేస్తారా లేక ఎమ్మెల్యే పైనే నెట్టుతారా లేక ముగ్గురు మధ్యలో సమస్య తేలకుంటే అధిష్టానం దృష్టికి తీసుకు వెళ్తారా ఒకవేళ అధిష్టానం దృష్టికి తీసుకు వెళ్తే ఎవరిని ఖరారు చేస్తారనే విషయం 24 గంటల్లోనే తేలనుంది. అప్పటివరకు చైర్మన్ పీఠంపై ఉత్కంఠ కొనసాగుతుండగా ఎమ్మెల్యే మేఘారెడ్డికి మాత్రం అగ్నిపరీక్షగా మారింది.



## అంతు చిక్కని కల్వకుర్తి

# రాజకీయం

(మొదటి పేజీ తరువాయి)

ఒత్తిడి తెస్తున్నట్లు కల్వకుర్తి పట్టణంలో బహిరంగ చర్చ మొదలైంది. కల్వకుర్తి మున్సిపాలిలో 7,15, 16, 20 వార్డులలో జనరల్ మహిళ స్థానాలలో అత్యధిక మెజార్టీతో గెలుపొందిన విషయం కల్వకుర్తి పట్టణ ప్రజలకు తెలిసిందే.జనరల్ స్థానంలో బీసీ నేతకే చైర్ పర్సన్ ఎమ్మెల్యే పంతం నెగ్గుతుందా? లేదా జనరల్ నేతల ఒత్తిడి ఫలిస్తుందా .కల్వకుర్తి మున్సిపాలిటీ చైర్ పర్సన్ ఎవరనేది ఈనెల 16వ తేదీ వరకు వేచి చూడాల్సిందే.

## రంగారెడ్డి తండాలో

# తాగునీటి కష్టాలు




**భీమదేవరపల్లి, (నేటి ఫోకస్న్యూస్)-ఫిబ్రవరి 14:**

మండలంలోని కొత్తకొండ గ్రామపం చాయతీ పరిధిలోని రంగా రెడ్డి తండాలో త్రాగునీటి కోసం గిరిజ నులు తీవ్ర ఇబ్బం దులు పడుతున్నా రు. మిషన్ భగీరథ నీరు అందకపోవ డంతో గ్రామంలో నీటి కష్టాలు రోజురోజుకూ ముదురుతున్నాయి. అధికా రులు ఉన్నట్టా లేనట్టా వ్యవహరిస్తుండ టంతో తండావాసుల్లో ఆగ్రహం వ్యక్తమవు తోంది.త్రాగునీటి సరఫరా కోసం తండాలో 10,000 లీటర్ల సామర్థ్యంతో ట్యాంకును ఏర్పాటు చేసినప్పటికీ, అందులోకి నీరు ఎక్కించకపోవడంతో అది నిరుపయోగంగా మారింది. ట్యాంక్ ఉన్నా నీరు లేక ప్రజలు దాహార్తితో అలమటిస్తున్నారు. ఒక్క బోర్ తో మొత్తం తండాకు సరిపడా నీరు అందకపోవడంతో పక్కనే ఉన్న వ్యవసాయ బావులే వారికి ఆధారంగా మారాయి.ఇంటి అవసరాలు, స్నానాలు, త్రాగునీటి కోసం వ్యవసాయ బావుల వద్ద కు వెళ్లి బిందెలతో నీరు తెచ్చుకోవాల్సిన పరిస్థితి నెలకొంది. వృద్ధులు, మహిళలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రానున్న వేసవి దృష్ట్యా పరిస్థితి మరింత దారుణంగా మారుతుంద ని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నా రు. మిషన్ భగీరథ అధికారులకు ఎన్నిసా ర్లు సమాచారం ఇచ్చినా ఎలాంటి స్పందన లేదని తండావాసులు ఆరోపిస్తున్నారు. "నీళ్ల కోసం ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకో వడం లేదు. తండాలను పట్టించుకునే నాథుడు కరువయ్యారు" అని గుగులోతు గోవిందు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటి కైనా అధికారులు స్పందించి ట్యాంకులో నీరు ఎక్కించి మిషన్ భగీరథ సరఫరాను పునరుద్ధరించి తండావాసుల దాహార్తిని తీర్చాలని గ్రామస్తులు కోరుతున్నారు. లేనిపక్షంలో ఆందోళన కార్యక్రమాలకు దిగాల్సి వస్తుందని హెచ్చరిస్తున్నారు.



### 25 వేల అగ్నివీర్ పోస్టులకు

# నోటిఫికేషన్

- ఏప్రిల్ 1 వరకు దరఖాస్తుకు అవకాశం
- రక్షణ శాఖ అధికారుల వెల్లడి

**హైదరాబాద్, (నేటి ఫోకస్ న్యూస్)- ఫిబ్రవరి 14:**

భారత సైన్యంలో అగ్నివీర్ నియామకా లకు నోటిఫికేషన్ విడుదలైనట్లు రక్షణ శాఖ అధికారులు తెలిపారు. 2026–2027 సంవత్సరానికి సంబంధించి జనరల్ డ్యూటీ, టెక్నికల్, క్లర్క్, స్టోర్ కీపర్ టెక్నికల్, ట్రేడ్స్మన్, సోల్జర్ ఫార్మా, సోల్జర్ టెక్నికల్ వంటి పలు విభా గాల్లో 25 వేలకు పైగా పోస్టులకు దరఖా స్తులను ఆహ్వానిస్తున్నట్లు ఓ ప్రకటనలో పేర్కొన్నారు. రిజిస్ట్రేషన్ ప్రక్రియ ఈ ఏప్రిల్ 1 వరకు కొనసాగనుందని వెల్లడిం చారు. పోస్టును అనుసరించి టెన్త్ లేదా ఇంటర్ అర్హతలు కలిగి ఉండాలని.. ఆసక్తి గల అభ్యర్థులు అధికారిక వెబ్సైట్ దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు. అభ్యర్థుల గరిష్ఠ వయోపరిమితి 22 ఏళ్లు ఉంటుందని.. ఎంపిక ప్రక్రియలో కంప్యూటర్ ఆధారిత పరీక్ష (సీబీటీ), రిక్రూట్మెంట్ ర్యాలీ, డాక్యుమెంట్ వెరిఫికేషన్ను మూడు విడతలుగా నిర్వహిస్తారని వివరించారు.

# 17న రైతు భరోసా

- యాసంగి పెట్టుబడిసాయం అందించనున్న ప్రభుత్వం
- నిధుల విడుదలకు ముహూర్తం ఖరారు
- 1.46 కోట్ల ఎకరాలకు అందించేలా ప్రణాళిక

**హైదరాబాద్, (నేటి ఫోకస్ న్యూస్)-ఫిబ్రవరి 14:**




రాష్ట్రంలోని లక్షలాది మంది అన్నదాతలు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న 'రైతు భరోసా' నిధుల విడుదలకు ముహూర్తం ఖరారైనట్లు తెలిసింది. ఈ నెల 17న రైతులకు పెట్టుబడిసాయం అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. యాసంగి సీజన్కు సంబంధించి పెండింగ్లో ఉన్న ఈ నిధులను ఒకే విడతలో రైతుల ఖాతాల్లో జమ చేసేందుకు కసరత్తు వేగవంతం చేసినట్లు అధికార వర్గాల ద్వారా తెలిసింది. రైతులకు సాగు పెట్టుబడికి ఇబ్బంది కలగకుండా ఉండేందుకు వారి ఖాతాల్లో నగదు జమ చేయాలని ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి ఇప్పటికే అధికారులకు దిశానిర్దేశం చేశారు. మునిసిపల్ ఎన్నికల కోడ్, ఇతర సాంకేతిక కారణాల వల్ల ఆలస్యమైన ఈ ప్రక్రియను ఇప్పుడు వేగవంతం చేశారు. విత్తనాలు, ఎరువుల కొనుగోలుకు డబ్బు అవసరమైన తరుణంలో ప్రభుత్వం రైతు భరోసా విడుదల చేస్తే తమకు ఎంతో ఊరట కలుగుతుందని రైతులు భావిస్తున్నారు. రాష్ట్రంలో ఖరీఫ్ సీజన్లో 69,39,548 మంది రైతులకు ఎకరానికి రూ.6వేల చొప్పున రూ.8,744.13 కోట్లు రైతు భరోసా కింద ఇచ్చారు. దాదాపు 1,45,73,000 ఎకరాలకు నిధులు అందించారు. ఈ యాసంగిలోనూ దాదాపు 1.46 కోట్ల ఎకరాలకు రైతు భరోసా అందనుంది. రైతు భరోసా కోసం ప్రభుత్వం రూ.9వేల కోట్లను ఖర్చు చేయనుంది. ప్రభుత్వం నుంచి దీనిపై అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది.

# తెలంగాణ సాహితీ దశాబ్ది ఉత్సవాలను జయప్రదం చేయండి

**కల్వకుర్తి, నేటి ఫోకస్ న్యూస్ ఫిబ్రవరి 14:**
తెలంగాణ ఆవిర్భావం తర్వాత ఈ రాష్ట్రంలో సాహిత్యం పైన పలు దఫాలుగా పలు ప్రాంతాల్లో లిటరరీ ఫెస్ట్ లు జరిపి సాహితీ సేవ చేసినటువంటి తెలంగాణ సాహితి ఏర్పడి పదేళ్లయిన సందర్భంలో హైదరాబాదులోని ఏవీ కళాశాల, తెలంగాణ సాహితి సంయుక్త ఆధ్వర్యంలో దశాబ్ది ఉత్సవాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ ఉత్సవాలలో కథ, నవల, కవిత్వం, పాట మొదలగు సాహిత్య ప్రక్రియలపై రెండు రోజులపాటు చర్చలు, సమావేశాలు, గోస్టులు, పుస్తక ఆవిష్కరణలు జరుగుతాయని నాగర్ కర్నూల్ జిల్లా కార్యదర్శి వహీద్ ఖాన్ తెలిపారు.
తెలంగాణ ఆర్భవించిన తర్వాత తెలంగాణ సాహితి జిల్లా మరియు రాష్ట్ర స్థాయిలలో భాష, పాటకు జేజేలు, తెలుగెత్తి జై కొట్టు,యువ, మహిళా, ఉర్దూ లిటరరీ ఫెస్ట్ సాహిత్యకార్యశాలలను నిర్వహించింది. తెలంగాణలోని సాహితీవేత్తల ఊర్లకు, ఇండ్లకు సాహితీయాత్రలు చేసి వారిని ప్రభుత్వం, ప్రజలు గుర్తించే విధంగా చైతన్యపరిచింది.



యురేనియం తవ్వకాలను నిరసిస్తూ కవి సమ్మేళనాలు నిర్వహించి కవన నిరసనలు తెలిపాం ప్రజల్ని చైతన్య పరిచేందుకు దోహద పడింది.
ప్రజల పక్షాన కవులు కళాకారులు నిలబడే సందర్భాలు చాలా తక్కువ. అదే కాకుండా నిరాదరణకు గురి అయినటువంటి సాహితీవేత్తలను తలుచుకోవడం తక్కువే.
సాహిత్య సాంస్కృతిక అంశాలు ప్రజల్ని ఎప్పుడూ సన్మార్గంలో పయనించేటట్టు చేస్తుంది అందుకని సాహిత్యాన్ని ప్రజలు ప్రభుత్వం ముందుకు తీసుకెళ్లాలని కోరారు. దశాబ్ది ఉత్సవాల గోడ పత్రికలు ఆవిష్కరిస్తూ స్థానిక ప్రైవేటు భవనంలో వహీద్ ఖాన్ హాజరై మాట్లాడారు. సాహితీ సభలు నవ సృజన కారులను, ఉత్సాహపరిచి మంచి సృజనను కావించే విధంగా ఉపయోగపడుతుంది ఇటువంటి సభలకు కవులు, కళాకారులు పెద్ద ఎత్తున హాజరై జయప్రదం చేయవలసిందిగా ఆహ్వానిస్తున్నాం. ఆవిష్కరణ కార్యక్రమంలో రాచమల్ల మల్లికార్జున, ఏ.వెంకటేశ్వర్లు, రామ్ పెరుమాండ్ల, శీనయ్య గౌడ్, రఘురాములు గౌడ్ , ఏపీ మల్లయ్య , బక్కయ్య, సుధాకర్ చంద్రయ్య లు పాల్గొన్నారు.



## కలలో దర్శనమిచ్చిన శివుడి ఆజ్ఞతో వెలుగులోకి వచ్చిన క్షేత్రం

**నేటి ఫోకస్ న్యూస్ భీమదేవరపల్లి**



పి. వి. నరసింహ రావు స్వస్థలం మండలంలోని వంగర గ్రామంలో ఉన్న కైలాస కళ్యాణి క్షేత్రంలో మహాశివరాత్రి ఉత్సవాలకు ఘనంగా ఏర్పాట్లు చేశారు. ఆయన ప్రధాని హోదాలో ఉన్న సమయంలో కేంద్ర రిజర్వు పోలీసు దళాలు గ్రామంలో శిబిరం ఏర్పాటు చేశాయి. ఆ సమయంలో ఓ జవాను కలలో శివుడు దర్శనమిచ్చి చెరువు మధ్య దిబ్బపై శిథిలావస్థలో ఉన్న ఆలయాన్ని వెలికితీయాలని సూచించినట్లు చెబుతారు. గ్రామస్తులు, దళాల సహకారంతో శిథిలాలు తొలగించగా రెండున్నర అడుగుల శివలింగం బయటపడింది. పి.వి. సోదరుడు మనోహర్‌రావు సూచనపై ఆగమ శాస్త్ర పండితులు పరిశీలించి ఆలయం కాకతీయ కాలానికి చెందినదని తెలిపారు. పునర్నిర్మాణానికి పి.వి.నరసింహారావు ఆదేశాలతో నాటి ముఖ్యమంత్రి విజయభాస్కర రెడ్డి ద్వారా పదిహేను లక్షల రూపాయలు కేటాయించడంతో ఆలయం కైలాస కళ్యాణి క్షేత్రంగా అభివృద్ధి చెందింది. ప్రస్తుతం కోర్కెలు తీర్చే క్షేత్రంగా పేరుపొందిన ఈ ఆలయంలో శివరాత్రి సందర్భంగా నిరంతర అభిషేకాలు, శివ కళ్యాణం, లింగోద్భవ కాలంలో మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం నిర్వహించనున్నారు.




## సర్పంచ్ షాబుద్దీన్ సొంత డబ్బులతో గ్రామానికి ముఖద్వారం

**ఫోకస్ న్యూస్ : బామిని రఘుపతి స్టేట్ కోఆర్డినేటర్ ఫిబ్రవరి 14**
సదాశివపేట మండలంలోని మిలగిరి పేట గ్రామ సర్పంచ్ షాబుద్దీన్ తన సొంత డబ్బులతో గ్రామానికి ముఖద్వారం నిర్మింప చేయడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ షాబుద్దీన్ మాట్లాడుతూ గ్రామానికి వచ్చేవారికి బోర్డు లేకపోవడం వల్ల ఇబ్బంది కలుగుతుందని కాబట్టి తన సొంత డబ్బులతో గ్రామానికి ముఖద్వారం నిర్మింప చేయడం జరిగిందన్నారు. గ్రామ అభివృద్ధి కోసం టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ తూర్పు జగ్గారెడ్డి మరియు టీజీఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి సహకారంతో నిధులు తీసుకొచ్చి గ్రామంలో అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తానన్నారు. శనివారం గ్రామ ముఖద్వారం సర్పంచ్ షాబుద్దీన్ చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ యాదయ్య, వార్డ్ మెంబర్లు నరసింహారెడ్డి, శ్రీనివాస్, యాదుల్, పెంటయ్య, పంచాయతీ కార్యదర్శి రాములు, రామ్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, సుభాన్ రెడ్డి, సంజీవరెడ్డి, రియాజ్, మహేందర్ రెడ్డి, మాణిక్ రెడ్డి, జనార్దన్ రెడ్డి, టేకురి కిష్టయ్య, రత్నయ్య, మల్లేశం, సంగయ్య, చంద్రయ్య, ప్రభు, నగేష్ గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఘోర రోడ్డు ప్రమాదం



## ముగ్గురు మృతి పలువురికి గాయాలు
## మల్లన్న దర్శనానికి వెళ్తుండగా ఘటన

**కల్వకుర్తి, నేటి ఫోకస్ న్యూస్ ఫిబ్రవరి 14:**
కర్ణాటక నుంచి శ్రీశైలం దైవ దర్శనానికి వెళుతున్న క్రూసర్ ఊర్కొండ మండలం తిమ్మనపల్లి గ్రామ శివారులో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. శుక్రవారం కర్ణాటక రాష్ట్రం విజయపురి జిల్లా కలకేరి మండలం తాళికోట ప్రాంతం నుంచి రెండు క్రూసర్ లలో దాదాపు 20 మంది ఆంధ్ర ప్రదేశ్ లోని శ్రీశైలం దైవ దర్శనానికై బయలుదేరడం జరిగిందని, శనివారం తెల్లవారుజామున 2:30 గంటల ప్రాంతంలో జడ్చర్ల కోదాడ 167 జాతీయ రహదారైన ఊర్కొండ మండలం తిమ్మాన్నపల్లి గ్రామ శివారులో ఖా28చీ8746 నంబర్ గల క్రూసర్ అతి వేగంతో కల్వర్టుకు టీ కొనడంతో అక్కడికక్కడే ముగ్గురు మృతి చెందారు. ఈ ప్రమాదంలో రాంరెడ్డి (52), ఆయన భార్య మేఘన రెడ్డి (45), మహాదేవి (55) మృతి చెందారు. డ్రైవర్ నిర్లక్ష్యం, అతి వేగం వల్లనే ఈ రోడ్డు ప్రమాదం జరిగిందన్నారు.
తీవ్ర గాయాలైన వ్యక్తులను వెల్దండలోని యెన్నం హాస్పిటల్ కు తరలించారు. గాయాలు అయినవారిని కల్వకుర్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అతివేగం, తెల్లవారుజామున అవుతుండటంతో వాహన డ్రైవర్ నిద్రమత్తులోకి జారుకోవడం వల్ల ఈ దుర్ఘటన జరిగిందని . 2 గంటలు గడిస్తే శ్రీశైలం చేరుకునే వాళ్ళు. అంతలోనే మృత్యువు వారిని వెంటాడిందని. ఒకే కుటుంబంలో భార్యాభర్తలు మృతి చెందడం అందరినీ కలచివేసింది. బంధువుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఊర్కొండ ఎస్ఐ కృష్ణ దేవా తెలిపారు.

## మున్సిపాలిటీ ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థి కోడెల లలితగణేష్ ఘన విజయం

**కల్వకుర్తి, నేటి ఫోకస్ న్యూస్ ఫిబ్రవరి 14:**



కల్వకుర్తి మునిసిపాలిటీ ఎనిమిదో వార్డు స్వతంత్ర అభ్యర్థిగా బరిలో నిలిచిన కోడెల లలిత గణేష్ ప్రధాన పార్టీల అభ్యర్థుల అంచనాలను తలకిందులు చేస్తూ విజయం సాధించారు. బిజెపి అభ్యర్థి హైమావతి నరేష్ గౌడ్ పై 16 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. ఈ సందర్భంగా 8వ వార్డు కౌన్సిలర్ లలిత గణేష్ మాట్లాడుతూ వార్డు సభ్యులకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ వార్డు సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అమె తెలిపారు. కౌన్సిలర్ గెలుపుకు కృషిచేసిన వార్డు ఓటరు మహాశయులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



# మహాశివరాత్రి

యాదాద్రి భువనగిరి జిల్లా నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఓరుగంటి సైదులు ఫిబ్రవరి 14

మునిజనంబులు, దేవగణంబులు
పొగడగ ఒంటికి తోలుచుట్టి నుదుట
విభూతి ధరించి నిరాడంబరంగా
నిష్కల్మషంగా బతకడం లో
అర్థం,పరామార్థముందని
గ్రహించి నడవాలిని చెప్పకనే చెప్పిన మోక్ష ప్రదాత..!

స్త్రీశక్తివిశిష్టతను తెలియచెప్పేందుకు
అర్ధనారీశ్వర రూపంలో అవతరించి
ఆచరణలోనూ, ఆలోచనలోనూ
కర్మలలోను, ఒకటిగా చెరిసగముగా
ఉండాలని చెప్పిన ఓ వరప్రదాత..!

ప్రపంచ మేలు కోసము కాలకూటం
విషాన్ని గళంలో దాచిన గరళ కంఠుడా..!
మంగళానికే మంగళకరుడైన దేవ
అందుకో అందుకో మా వందనాలు..!

దివి నుండిపెద్దశబ్దం చేసుకుంటూ
వస్తున్న గంగమ్మను పుడమి
ముక్కలు కాకుండా జటాజూటాల
నుండి భువికి దింపిన గంగాధర..!
మంగళానికే మంగళకరుడైన దేవ
అందుకో అందుకో మా మంగళహారతులు..!

లింగోద్భవం జరిగిన మహాశివరాత్రి
పర్వదినాన శివుని ఆశీస్సులు మీకు,
మీ కుటుంబ సభ్యులకు ఉండాలని
కోరుకుంటూ..
మహాశివరాత్రి శుభాకాంక్షలు



**శ్రీమతి మంజుల**

**పత్తిపాటి(కవయిత్రి)**

**మాజీ ఆలేరు వ్యవసాయ**

**మార్కెట్ కమిటీ డైరెక్టర్**

# శ్రీనివాస మంగాపురంలో వైభవంగా బ్రహ్మోత్సవాలు

చంద్రగిరి,ఫిబ్రవరి14(నేటి ఫోకస్ న్యూస్):

తిరుపతి జిల్లా చంద్రగిరి మండలం శ్రీనివాస మంగాపురంలో శ్రీ కల్యాణ వెంకటేశ్వరస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు ఏడోరోజు శనివారం వైభవంగా కొనసాగుతున్నాయి. ఈ ఉత్సవాల్లో భాగంగా స్వామివారు సూర్యప్రభ వాహనంపై భక్తులకు దర్శనమిచ్చారు. కోలాటాలు, మంగళవాయిద్యాల నడుమ స్వామివారి తిరువీధుల్లో విహరించారు. అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు.


# ప్రాథమిక పాఠశాలలో ఆకస్మిక తనిఖీ

**జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీ రాజేశ్వర్**

నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఓరుగంటి సైదులు ఫిబ్రవరి 14



మహబూబాద్ జిల్లా తొర్రూర్ డివిజన్లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీ రాజేశ్వర్ ఆకస్మిక తనిఖీ చేశారు. త్వరలో జరిగే పదవ తరగతి పబ్లిక్ పరీక్షల సన్నద్ధతపై విద్యార్థులను ఉద్దేశించి జిల్లా విద్యాశాఖ అధికారి మాట్లాడుతూ..
విద్యార్థులందరూ ఉత్తీర్ణులయ్యేలా ఉన్న ఈ కొద్ది సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలని విద్యార్థులను కోరారు. మోడల్ పరీక్షలను షెడ్యూల్ ప్రకారం నిర్వహించి పరీక్షలపై విద్యార్థులకు సహజంగా ఉండే భయం,ఆందోళనలు పోయేలా మానసిక స్థైర్యం ఇవ్వాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. సిలబస్ నంతా రివిజన్ చేయాలని ఉపాధ్యాయులను కోరారు. ఇంకా 30 రోజుల సమయం ఉన్న దృష్ట్యా సమయాన్ని వృధా చేయకుండా సద్వినియోగం చేసుకోవాలని పదవ తరగతి పరీక్షలలో మంచి మార్కులతో ఉత్తీర్ణు అవ్వాలని ఆకాంక్షించారు.



అనంతరం మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలను తనిఖీ చేశారు. ఈ నెలలో నిర్వహించే ఫౌండేషనల్ లిటరసీ స్టడీ (ఎఫ్ ఎల్ ఎస్) సన్నద్ధతపై ఉపాధ్యాయులతో సమీక్ష నిర్వహించారు. 3వ తరగతి విద్యార్థుల అందరిలో భాషా సామర్థ్యాలు, గణిత సామర్థ్యాలు పెంపొందేలా కార్యాచరణ అమలు చేయాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. మూడవ తరగతి విద్యార్థులను ఎఫ్ఎల్ఎస్కు సంసిద్ధులను చేయడానికి ఎస్సీఈఆర్టీ విడుదల చేసిన ఐటమ్ బ్యాంక్ వినియోగించాలని, మరిన్ని ఉదాహరణలతో విద్యార్థులందరూ విద్యా సామర్థ్యాలను పొందేలా చేయాలని ఉపాధ్యాయులను కోరారు. మూడవ తరగతి లోని విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించారు. విద్యార్థుల ఆంగ్లభాష సామర్థ్యాల సాధనలో మెరుగ్గా ఉన్నారని తెలిపారు.

ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి మహంకాళి బుచ్చయ్య ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు జెల్లా లక్ష్మీనారాయణ,శారదా దేవి సిఆర్పిలు కల్పన,రమేష్ ఆయా పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# పాతబస్తీలో రాత్రివేళ పోలీసుల సోదాలు

హైదరాబాద్,ఫిబ్రవరి14(నేటి ఫోకస్ న్యూస్):

భాగ్యనగరంలో శాంతిభద్రతలను కాపాడటమే లక్ష్యంగా చార్మినార్ జోన్ పోలీసులు శనివారం రాత్రి భారీ 'కార్డన్ అండ్ సెర్చ్' ఆపరేషన్ నిర్వహించారు. డీసీపీ కిరణ్ ఖరే స్వయంగా పర్యవేక్షించిన ఈ సోదాల్లో రౌడీ షీటర్ల ఇళ్లను జల్లెడ పట్టారు. ఈ ఆకస్మిక తనిఖీల్లో సుమారు 300 మందికి పైగా పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. ప్రతి పోలీస్ స్టేషన్ నుంచి ఇద్దరు ఇన్స్పెక్టర్లు, ఏసీపీ పర్యవేక్షణలో రెండు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి ఏకకాలంలో దాడులు నిర్వహించారు. చార్మినార్ జోన్ వ్యాప్తంగా ఉన్న దాదాపు 90 మందికి పైగా రౌడీ షీటర్ల ఇళ్లలో తనిఖీలు చేపట్టారు. ముఖ్యంగా రెయిన్ బజార్ పోలీస్ స్టేషన్ పరిధిలో విస్తృత సోదాలు జరిగాయి. ఈ సోదాల్లో మారణాయుధాలు, గంజాయి, ఇతర నిషిద్ధ పదార్థాల కోసం పోలీసులు ప్రతి మూలనూ గాలించారు.
నేర ప్రవృత్తి కలిగిన వారు తమ పద్ధతి మార్చుకోకపోతే కఠిన చర్యలు తప్పవని డీసీపీ కిరణ్ ఖరే హెచ్చరించారు. నిబంధనలు ఉల్లంఘించే రౌడీ షీటర్లకు రూ. 50,000 నుండి రూ. 1,00,000 వరకు జరిమానాతో పాటు కఠిన కారాగార శిక్ష పడేలా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఇది కేవలం ఒక రోజుతో ముగిసే ప్రక్రియ కాదని, రాబోయే రోజుల్లో మరింత తీవ్రంగా సోదాలు ఉంటాయని హెచ్చరించారు.

# జగిత్యాలలో విచిత్ర పరిస్థితి

**జీవన్ రెడ్డి, సంజయ్‌ల పోటాపోటీ క్యాంపులు**

హైదరాబాద్, (నేటి ఫోకస్ న్యూస్):

మున్సిపల్ ఛైర్‌పర్సన్ పదవి కోసం రెండు పార్టీలు ప్రయత్నాలు చేయటం చూస్తుంటాం. కానీ, జగిత్యాలలో మాత్రం విచిత్ర పరిస్థితి నెలకొంది. కాంగ్రెస్ పార్టీకే చెందిన జీవన్‌రెడ్డి, జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మున్సిపల్ ఎన్నికల్లో గెలిచిన తమ అభ్యర్థులతో వేర్వేరుగా క్యాంపులు ఏర్పాటు చేశారు. శుక్రవారమే కాంగ్రెస్ బీ ఫాం మీద గెలుపొందిన నేతలు, స్వతంత్రులు, ఎంఐఎం కౌన్సిలర్లతో కలిపి 23 మందితో ఎమ్మెల్యే సంజయ్ క్యాంపునకు బయలు దేరగా.. శనివారం తన వర్గంలోని 14 మంది కౌన్సిలర్లతో మాజీ మంత్రి జీవన్‌రెడ్డి హైదరాబాద్ చేరుకున్నారు. రెండు వర్గాలు క్యాంపు రాజకీయాలు మొదలు పెట్టడంతో జగిత్యాల మున్సిపల్ ఛైర్‌పర్సన్ పదవి ఎన్నికపై ఉత్కంఠ నెలకొంది. ఈ పదవి కోసం నలుగురు పోటీ పడుతుండగా.. జీవన్‌రెడ్డి వర్గానికి వరిస్తుందా లేక సంజయ్ వర్గానికా అనేది పెద్ద ప్రశ్నగా మారింది. అయితే, ఛైర్‌పర్సన్ పదవి ఎంపికపై కాంగ్రెస్ అధిష్ఠానం ఇప్పటికే దృష్టి సారించినట్లు తెలుస్తోంది.

# విచారించండి

**ఫార్ములా ఈ రేస్ లో కీలక పరిణామం..**

**ప్రాసిక్యూషన్ కు కేంద్రం గ్రీన్ సిగ్నల్**

**అర్విండ్ కుమార్ ను విచారణకు పిలుపు**

హైదరాబాద్,ఫిబ్రవరి14(నేటి ఫోకస్ న్యూస్):

తెలంగాణ రాజకీయాల్లో మరో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఇప్పటి వరకు ఫోన్ ట్యాపింగ్, ఆ తర్వాత మున్సిపల్ ఎన్నికలతో తెలంగాణలో రాజకీయాలు హీటెక్కిన విషయం తెలిసిందే. ఫార్ములా ఈ రేసింగ్ కేసును కాంగ్రెస్ ప్రభుత్వం చాలా సీరియస్ గా తీసుకుంది. ఇప్పటికే దీనిలో కేటీఆర్ ను పలు మార్లు అధికారులు విచారించారు. తాజాగా.. ఈ కేసులో ఐఏఎస్ అధికారి అర్విండ్ కుమార్ ను విచారించేందుకు కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇవ్వడం ప్రాధాన్యత సంతరించుకుంది. ఫార్ముల్ ఈ రేసింగ్ లో భారీగా డబ్బులు అడ్డగోలుగా చేతులు మారాయని అవినీతి నిరోధక శాఖ గతంలోనే కేసు నమోదు చేసిన సంగతి తెలిసిందే. ఫార్ములా–ఈ కార్ రేస్ కేసులో మాజీ మంత్రి కేటీఆర్ ని విచారణకు గతంలోనే తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అనుమతిని ఇచ్చారు. తాజాగా సీనియర్ ఐఏఎస్ అరవింద్ కుమార్ విషయంలో కేంద్రం అనుమతి ఇచ్చింది. దీంతో ఏసీబీ ఆయనపై కోర్టులో ఛార్జ్‌షీట్ దాఖలు చేసేందుకు సమాయత్తం అవుతుంది. ఈ కేసులో ఏ1గా మాజీ మంత్రి కేటీఆర్, ఏ2గా ఐఏఎస్ అధికారి అరవింద్, ఏ3గా బీఎల్ఎన్ రెడ్డి, ఏ4 , ఏ5గా ఎఫ్ఈవో ప్రతినిధులు ఉన్నారని తుది నివేదికలో స్పష్టం చేసింది. క్విడ్ ప్రొ కో జరిగిందని అధికారులు ఆరోపణలు చేశారు. ట్రైపార్టీ అగ్రిమెంట్ కు ముందే బీఆర్ఎస్ కు ఈ బాండ్లు చెల్లించారని ఏసీబీ ఆరోపించింది. కేటీఆర్ సైతం ఇప్పటికే ఫార్ములా ఈ అనే అంశాన్ని ప్రభుత్వం తెర మీదికి తీసుకొస్తున్నారు. ఇప్పటికే నాలుగు సార్లు పిలిచి వాళ్లు చేసింది ఏమీ లేదన్నారు. కేవలం మరోసారి వేధింపులలో భాగంగా పిలవబోతున్నారన్న సమాచారం ఉందన్నారు. ఎన్ని సార్లు పిలిచినా భయపడేది లేదని, సత్యమే చెప్తామని కేటీఆర్ స్పష్టం చేశారు.